డబుల్‌బెడ్రూమ్స్ జోలికి వెళ్లొద్దు

మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 24 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు, జర్నలిస్ట్‌లకు ఇచ్చి డబుల్‌బెడ్రూంల జోలికి అధికారులు, పాలకులు వెళ్లవద్దని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్‌సూచించారు. జర్నలిస్టులకు డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని ఓ యూనియన్ చేపట్టిన రిలే దీక్షకు మాజీ మంత్రి మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లపట్టాలు ఇచ్చినా.. నేటి పాలకులు ఖాళీగా ఉన్న ఇండ్లకు కూడా తాళాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ఎన్నికల కోడ్ రావడంతో ఇండ్లతాళాలు ఇవ్వ లేపోయాయని, దివి టౌన్షిప్, వీరన్నపేట వద్ద డబుల్‌బెడ్రూంలు కడుతుంటే కాంగ్రెస్ నాయకులే అడ్డుకున్నారని గుర్తు చేశారు. వెంటనే ఇండ్లకు తాళాలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు జర్నలిస్టుల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు.

ఆయిల్‌పాం సాగుపై అవగాహన

వీసీలో పాల్గొన్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, జూన్ 24 : జిల్లాలో ఆయిల్‌పాం పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సీఎస్ రామకృష్ణారావు ప్రభుత్వ ప్రాతినిధ్య కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ సిక్తాపట్నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శాఖలవారిగా మొక్కలు నాటేలా లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. మొత్తం 21ప్రాంతాల్లో వీఐపీలు మొక్కలు నాటేందుకు గుర్తిం చడం జరి గిందన్నారు. క్రమం తప్పకుండా ఎరు వు దుకా ణాల్లో తని ఖీలు నిర్వ హిస్తున్నామని, జిల్లాలో ఎరువుల కొరత లేదన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్‌కుమార్, డీఏవో జాన్‌సు ధాకర్, డీఆర్డీవో మొగులప్ప, పీడీ శంకర్, డీఎంహెచ్‌వో జయచంద్ర మోహన్ పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది వేతనాలు చెల్లించాలి

సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

ధన్వాడ, జూన్ 24 : గ్రామ పంచాయతీ సిబ్బందికి మూడునెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదని, వెంటనే మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బందికి కనీస వేతనం రూ.18వేల ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించి అనంతరం సూపరింటెం డెంట్ శోభారాణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉదయ భాను, లక్ష్మణ్, ఇమ్రాన్, ఉస్సేన్, నర్సి ములు, బాలస్వామి, రమేశ్ పాల్గొన్నారు.

పాలమూరులో..

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 24 : గ్రామ పంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లాప్రధాన కార్యదర్శి నల్ల శ్రీకురుమూర్తి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం జీపీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సమా వేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. కార్మికులకు నెలల తర బడి జీతాలు ఇవ్వకపోతే ఎలా బ్రతికేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలు డిమాండ్లతో ఈనెల 27న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వ హించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అందుకు స్పందిం చకపోతే జూలై9న సమ్మెకు సిద్ధం కావాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కమరలి, వెంక టేశ్‌గౌడ్, నారాయణ, చెన్నయ్య, వెంకటయ్య, నాగమణి పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని మారెమ్మదేవతకు పూజలు

నల్లగట్టు మారెమ్మ దేవతకు మొక్కులు తీర్చుకుంటున్న ఖాన్‌దొడ్డి గ్రామస్తులు

మాగనూరు, జూన్ 24 : వర్షాలు కురవాలని మండల కేంద్రంలోని నల్లగట్టు మారెమ్మ దేవతకు ఖాన్‌దొడ్డి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. వానాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న వర్షాలు సక్రమంగా కురవకపోండంతో గ్రామస్తులంతా కలిసి నల్లగట్టు మారెమ్మ దేవతకు మొక్కులు సమర్పిం చడానికి అంబలి బోనంతో గ్రామం నుంచి కాలినడకన అమ్మవారి ఆలయానికి చేరు కొని నైవద్యం సమర్పించారు. వర్షాలపైనే ఆధారపడి పంటలు పండించే రైతులకు వర్షాకాలం సక్రమంగా వర్షాలు గురించి రైతులకు మేలు జరిగేలా చూడాలని కొలిచారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

చలో ఇందిరాపార్క్‌ని జయప్రదం చేయాలి

నారాయణపేట టౌన్, జూన్ 24 : విద్యారంగంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని, విద్యారంగాన్ని పటిష్టం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేప డుతున్న చల్లో ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయాలని టీ పీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప అన్నారు. మంగళవారం పట్టణంలోని భగ త్సింగ్ భవన్‌లో జిల్లా విద్యా పరిర క్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లా డారు. కార్యక్రమంలో రామకృష్ణ, వెంకటప్ప, బాల్‌రాజ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, రాము, కృష్ణ పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

దేవరకద్ర, జూన్ 24 : అనుమతులు లేకుండా రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నా ఇసుక టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై నాగన్న తెలిపారు. పోలీసు లు తెలిపిన వివారల ప్రకారం.. గూర కొండ సమీపంలోని రాకోండ వాగు నుంచి సోమవారం రాత్రి రాయిచూర్ రహదారిపై వెళ్తున్న టిప్పర్ పరి శీలిం చా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుం డటంతో స్వాధీనం చేసు కొని కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలి

మండలంలోని పెద్దరాజ మాల్ గ్రామంలో రాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తున్నా ఇసుక రవా ణాను అరిక ట్టాలని మండల మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. రాత్రి సమయంలో బెంజ్‌ల ద్వారా ఇసుక తరలిస్తున్నారని సోమవారం ప్రజావాణి లో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టిం చకో లేదు. దీం తో గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలతో రాత్రి చౌదర్‌పల్లి సమీపంలో ఇసుక టిప్పర్‌ను పట్టుకొని పోలీసులకు అప్ప జెప్పామన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT NARAYANPET

O.S.No.91 of 2025

Between:
Naresh ...Plaintiff
And
J. Venkatamma & others .. Defendants

SUMMONS / NOTICE

To,
D-3) To Whom so ever it may Concern

Where as the above name plaintiffs have filed the above suit to declare them as legal hers and successors to the deceased Nagamma W/o Late Ashanna who died intestate, any person or persons having any objection may file their objections before the above mentioned Honourable Court on **30-06-2025 at 10:30AM,** either personally or through an Advocate with due objections. If nobody appears before the Honourable Court on the said date, the plaintiffs will be declared as legal heirs of Late Nagamma W/o Late Ashanna deeming as nobody is having objection in this regard.

//BY ORDER OF THE COURT//

KRANTHI KUMAR ADVOCATE
H.No.1-5-30/4/4, Adarsha Hills, Narayanpet-509210. Cell:9494271800

మక్తల్‌లో విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

మత్తు పదార్థాల నిర్మూలనపై మాట్లాడుతున్న ఎస్పీ జానకి

మాదకద్రవ్యాల నియంత్రణ మనందరి బాధ్యత

మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 24 : మాదకద్రవ్యాల నిర్మూలన వారోత్సవాల సందర్భంగా మంగళవారం మహబూ బ్‌నగర్ బాయ్స్‌కాలేజీ గ్రౌండ్‌లో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్పీ జానకి ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరి ణామాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. విద్యార్థులు, అధ్యాపకులతో ప్రతిజ్ఞ చేయించారు. సమాజం నాణ్యత గల జీవనాన్ని కొనసా గించాలంటే మత్తుపదార్థాల నిర్మూలన అత్యవసరమని ఎస్పీ అన్నారు. కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమా ధికారిణి జరీనా బేగం, బీసీస్పీ రమణారెడ్డి, డీఎఈవో అనిల్‌గౌడ్, డీవైఎస్‌వో వెంక టేశెట్టి, ప్రిన్సిపాల్ రాములు, అధ్యాపక బృందం, పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

కృష్ణ, జూన్ 24 : మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని ఎస్సై ఎండీ నవీద్ అన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలలో గుడెబల్లూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్సై హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గణేశ్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

భూత్పూర్, జూన్ 24 : యువత మత్తుపదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చంద్ర శేఖర్ కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో గంజాయి విక్రయిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయకుమార్ గుప్తా, అధ్యాపకులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

నారాయణపేట రూరల్, జూన్ 24 : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పేట రూరల్ ఎస్సై రాముడు అన్నారు. మండలంలోని జాజా పూల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో మాదకద్రవ్యాల ముప్పును అంతంచేసే లక్ష్యంతో యువత భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం భారతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దోస్త్ ఫేజ్-3కి నేడే చివరి రోజు

నారాయణపేట టౌన్, జూన్ 24 : ఇంటర్మీడియట్ వార్షిక సప్లి మెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీలో ప్రవేశాల కోసం దోస్త్ 3 ద్వారా అడ్మిషన్ పొందేందుకు బుధవారం(జూన్ 25) చివరి రోజని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీవసంత మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు డిగ్రీలో అడ్మిషన్ పొందని వారు రేపటిలోగా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

జగదాంబ సంపూర్ణమైన దినోత్సవం

జడ్చర్ల, జూన్ 24 : బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం చీఫ్‌ఆఫ్ ది బ్రహ్మకుమారీస్ జగదాంబ సరస్వతి సంపూర్ణమైన దినోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ పుష్పలత, కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి పాల్గొని ఆమె చిత్రప టానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోట్ల ప్రశాం తిరెడ్డి. నర్సిములు ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నారాయణపేట రూరల్, జూన్ 24 : మండలంలోని పేరపళ్ళ 33/11 కేవీ ఉపవిద్యుత్ కేంద్రం పరి ధిలో ఉన్న పేరపళ్ళ ఫీడర్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9:30 నుంచి 1:30 గంటల వరకు విద్యుత్ సర ఫా ఉండదని మంగళవారం ఏఈ సాయినా థ్‌రెడ్డి తెలిపారు. అలాగే సింగారం 33/11 కేవీ ఉపవిద్యుత్ కేంద్రంలోని శేర్నపల్లి 11కేవీ ఫీడర్ మరమ్మతు కారణంగా మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5:30 గంటల వరకు విద్యుత్ సర ఫాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

వైదికరత్న పురస్కార గ్రహితకు సన్మానం

దేవరకద్ర, జూన్ 24 : మండలంలోని గోపన్‌పల్లికి చెందిన పురో హితుడు, ప్రముఖ వాస్తు పండితులు మఠంసూగయ్య స్వామిని మంగళవారం గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. జిల్లాస్థా యిలో వైదికరత్న పురస్కరం రావడం గ్రామానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో సురేశ్ స్వామి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలతోనే ఇండ్లు నిర్మించుకోవాలి

నవా బ్‌పేట, జూన్24 : నిబంధనల ప్రకారమే లబ్ధిదారులు ఇండ్లు నిర్మిం చుకోవాలని ఎంపీడీవో జయరాంనాయక్ సూచించారు. కాకర్లప హాడ్ సిద్దోటం గ్రామాల్లో చేపడుతున్న ఇండ్ల నిర్మాణం పనులను ఆయన పరి శీలించారు. కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ శ్రావణి, ఏపీవో జ్యోతి ఉన్నారు.

కళాశాలకు డ్యూయల్ డెస్క్‌ల ఏర్పాటు

మహ్మదాబాద్, జూన్ 24 : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏకమ్ యుఎస్ఏ వారి సహాయంతో మంగళవారం డ్యూయల్ డెస్క్‌లను స్ఫూర్తి ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీవ్యాల్ ఉయ్యూర్ వారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం షష్ట్యబ్ధి స్టూడెంట్స్ అసోసి యేషన్ తరఫు డైరెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్, తాసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, గండీడ్ ఎంఈవో జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తులను కాకుండా పోలీసులను ఆశ్రయించాలి

పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

బాలానగర్, జూన్ 24 : సమాజంలో ఏ సంఘటన జరిగినా బాధితులు మధ్యవర్తులు.. దళా లను సంప్రదించకుండా పోలీసులను ఆశ్రయించాలని మహబూ బ్‌నగర్ ఎస్పీ జానకి అన్నారు. మంగళవారం బాలానగర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ఠాణాకు చేరుకున్న ఆమెకు ఎస్సై లెనిన్ ఆధ్వర్యంలో పోలీసులు గౌరవ వందనం చేశారు. డీసీఆర్బీ డీఎస్పీ రమణా డ్డి, జడ్చర్ల గ్రామీణ సీఐ నాగార్జున గౌడ్ ఎస్సై లెనిన్ ఎస్పీకి పూలకుండీలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి, డీఎస్పీ రమ ణాడ్డి, సీఐ నాగార్జున గౌడ్‌పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఠాణాలో రైటర్ గది, లాకప్ గదులు, ఆయుధాల గది, రిసెప్షన్‌లను పరి శీలించారు. ఠాణాలో వివిధ నేరాలు, కేసులకు సంబంధించిన దస్త్రాలను ఆమె పరి శీలించారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో ఎస్పీ విడివిడిగా మాట్లాడారు. సీఐ, ఎస్సైలతో మాట్లాడుతూ.. పెండింగ్ కేసులను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాజా పూల్ ఎస్సై శివానందం, లక్ష్మారెడ్డి, శిక్షణ ఎస్సైలు పాల్గొన్నారు.

పాలమూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

కమిషనర్‌గా బాధ్యతలు చేపడుతున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 24 : మహ బూబ్‌నగర్ నగరపాలక సంస్థ కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జవహర్‌నగర్ నగర పాలక సంస్థ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి కమిషనర్‌గా ప నిచేస్తూ ఆయన కొంతకాలంగా సెలవుల్లో ఉన్నారు. ఈ నేప థ్యంలో ప్రభుత్వం ఆయనను మహబూబ్‌నగర్‌కు పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కమిషనర్‌గా పని చేసిన మహేశ్వర్ రెడ్డిని సీడీఎంఏ అటాచ్ చేశారు. కమిషనర్‌గా కొత్తగా బాధ్యతలు చేప ట్టిన ప్రవీణ్‌కుమార్ మాట్లాడు తూ.. నేను పాలమూరు బిడ్డను.. ఈ ప్రాంతంపై సమగ్ర అ వగాహన ఉన్నదన్నారు. ప్రధానంగా పరిశుభ్రత, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.

ప్రజలకు సమర్థవంతంగా సేవలందించాలి

మక్తల్ పోలీస్‌స్టేషన్లో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ

పేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

మక్తల్, జూన్ 24 : మక్తల్ సర్కిల్ పరిధిలో పోలీస్ సిబ్బంది ప్రజలకు ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా పోలీస్‌సేవలు అందించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. మంగళవారం ఎస్పీ అకస్మిక మక్తల్ పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసి, రికార్డులను పరి శీలించి, కేసులవివరాలు పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మక్తల్ సర్కిల్‌పరి ధిలో వచ్చే కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని కేసు నమోదు అయిన వెంబడే రశీదు, ఎఫ్ఐఆర్ కాపీ తప్పకుండా ఇవ్వాలని ఆదేశించారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి ప్రజలకు ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉండే విధంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. 167 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని సీఐ రాంలాల్‌కి ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా, పీడీఎస్ రైస్, మత్తుపదార్థాల అక్రమ రవాణాలను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వ హించి వాహనాల తని ఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, ఆచారి, ఇబ్బంది తదితరులు ఉన్నారు.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

జడ్చర్ల టౌన్, జూన్ 24 : పట్టణంలోని వెంక టేశ్వర కాలనీలో నివాసముంటున్న లక్ష్మమ్మ(40) అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ కమలాకర్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకా ర ం.. స్థానిక వెంక టేశ్వరకాలనీకి చెందిన లక్ష్మమ్మ రెండు నెలల కిందట టిఫిన్ సెంటర్‌లో పనిచేసేందుకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె కోసం గాలించినా ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం ఆమె భర్త వెంకటేశ్ జడ్చర్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

గొర్రెల చోరీలు

మిడ్జిల్, జూన్ 24 : మండలంలోని మున్న నూరు గ్రామంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 9 గొర్రెలు, ఒక పొట్టేలును ఎత్తి క్లెనట్లు గ్రామస్తులు తెలిపారు. మున్న నూరు గ్రామానికి చెందిన జంగయ్య రోజులాగానే సోమవారం సాయంత్రం ఇంటిముందర ఉన్న దొడ్డిలో గొర్రెలను వేసి ఇంట్లో నిద్రించాడని, సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి 9గొర్రెలు, ఒక పొట్టేలును ఎత్తికెళ్లినట్లు తెలిపారు. ఈ మేరకు జంగయ్య పోలీసులకు ఫిర్యాధు చేసినట్లు తెలిసింది.

కొత్తపల్లి ఇసుక రీచ్ రద్దు

మిడ్జిల్, జూన్ 24 : మండలంలోని కొత్తపల్లిలో ఇసుక రీచ్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసినట్లు మంగళవారం తాసీల్దార్ రాజు తెలిపారు. కొత్తపల్లి దగ్గర ప్రైవేట్ వ్యక్తులకు చెందిన దాదాపు 20 ఎకరాల భూమిలో ఇసుకను తవ్వి తీసు కోవ డానికి టీజీఎం డీసీ లిమిటెడ్‌కు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అయితే అక్కడ టీజీఎం డీసీ వారు వే బిల్‌పై ఇసుకను తరలించాల్సి ఉండగా, వేబిల్ లేకుండా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, అక్కడ ఇసుకను తీస్తే భూగర్భ జలాలు తగ్గిపో తాయని రైతులు, కొత్తపల్లి గ్రామస్తులు, పత్రికలలో వచ్చిన కథనాలు, ఇసుక రీచ్‌పై కలెక్టర్‌కు, ఇతర అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ విషయంపై పూర్తి విచారణ జరి పిన వివిధ శాఖల అధికారులు ఇచ్చిన నివేదిక మేరకు కొత్తపల్లి ఇసుకరీచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇకపై అక్కడ ఎలాంటి ఇసుక తవ్వకాలు చేసి తరలిం చూడన్నారు.

అడవిపందుల పట్టివేత

నారాయణపేట, జూన్ 24 : వేట కుక్కలతో వేటాడించి నాలుగు అడవి పందులను పట్టుకొని కర్నాటకకు తీసుకెళ్తుండగా సోమవారం సాయంత్రం జిలాల్ పూల్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వెంక టేశ్వర్లు తెలి పిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్నాటక రాష్ట్రం దేవదుర్గా తాలూకా భూమన కొరడకు చెందిన 11మంది వ్యక్తులు యాన గుంది, దామరగిద్ద పరిసర ప్రాంతాలలో వేటకుక్కల సహాయంతో అడవిపందులను వేటాడి బొలేరో వాహనంలో దేవాదులకు తరలిస్తుండగా జిలాల్ పూర్ చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వేటకుక్కలు దాడి చేయడం వలన అడవి పందులు మృతి చెందినట్లు తెలిపారు. బొలేరో వాహనం, అడవి పందులను స్వాధీనం చేసుకొని డ్రైవర్ అప్పన్నతో పాటు ఎల్లప్పను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మిగతా వ్యక్తులు వేటకుక్కల సహాయంతో పారిపోయినట్లు ఆయన తెలిపారు. అడవి పందులను పోస్ట్‌మార్టం నిర్వ హించడం జరి గిందని, మొత్తం 12మందిపై కేసులు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

అదుపులోకి తీసుకున్న వ్యక్తులతో ఎస్సై వెంకటేశ్వర్లు

బడిబాట నివేదికలను సిద్ధం చేసుకోవాలి

జడ్చర్ల టౌన్, జూన్ 24 : అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిధిలో బడిబాట నివేదికలను సిద్ధం చేయాలని ఎంఈవో మంజులాదేవి అన్నారు. జడ్చర్లలోని ఎంపీడీవో కార్యాలయం మీటింగ్‌హాల్‌లో మంగళవారం అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలతో సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 27న రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి యోగితారానా పర్యటన నేపథ్యంలో బడిబాట నివేదికను సిద్ధం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్పీ జగ ఢ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖాళీప్లాట్లలో చెత్తవేస్తే జరిమానా

జడ్చర్ల టౌన్, జూన్ 24 : తడి,పొడి చెత్తను వేరు చేసి చెత్తబండిలో వేయాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి సూచించారు. వంద రోజుల ప్రణా ళికలో మంగళవారం 23వ వార్డులో మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఖాళీ ప్లాట్లలో చెత్తను పారవేస్తే జరిమానా విధిస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమాశంకర్ గౌడ్ పాల్గొన్నారు.

తీర్థయాత్రలకు ప్రత్యేకరైలు సౌకర్యం

నారాయణపేట, జూన్ 24 : తీర్థ యాత్రలకు (ఐదు జ్యోతిర్లింగాల యాత్ర) వెళ్లే తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జులై 5నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను ప్రారం భిస్తున్నట్లు ఐఆర్‌సీ టీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్కరికి సాధారణ టికెట్ ధర రూ.14,700, 3 ఏసీ ధర రూ.22,900, 2ఏసీ ధర రూ.29,900 ఉంటుందన్నారు. ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై కామా రెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, నాందేడ్, ముద్దడ్, పూర్ణ మీదుగా వెళ్తుందన్నారు. అల్పాహారం, భోజనం, ఇతర అన్నిసౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. టికెట్ బుక్ చేసుకోవాలనుకునే వారు 9701360701, 9281495843, 9281030750, 9281030749 నెంబర్లను లేదా www.irctctourism.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వ